
## ...And a High Cloud Ring of Mystery




Hovering like a giant's smoke ring, a great cloud appeared at sunset over Flagstaff, Ariz. last Feb. 28 and set off a continuing scientific mystery. Watchers struck by the cloud's odd shape and huge size, took pictures, like these four, at different times and from widely scattered locations in the state. Dr. James McDonald, a meteorologist at the Institute of Atmospheric Physics in Tucson, has been accumulating the pictures. Using them as the basis for trigonometric calculation, he has made a startling discovery that the cloud was at least 26 miles high and 30 miles across. "It is higher and bigger," he says, "than a cloud should be." The circle was too high to be made by a jet plane, and so far as Dr. McDonald can determine, there were no rockets, rocket planes or bombs being tested nearby that day. He hopes anyone else with pictures will lend them to him, for he would like some more clues about the cloud. 26 miles up - no water droplets exist at that height to make a cloud.



5:10 P.M., N.E. OF PRESCOTT



6:15 P.M., N. OF PHOENIX




6:30 P.M., W.N.W. OF WINSLOW

112


కల్వరి ప్రింటర్స్, రాధిక టాకీస్ దగ్గర, వరంగల్. 9908863631

# Christ's Offices of Prophet Priest and King



ప్రవక్త యాజకుడు మరియు రాజు, ఇవి
పాత నిబంధనకు మాదిరిగా క్రీస్తు యొక్క కార్యాలయాలు









లార్డ్ జీసస్ క్రైస్ట్

# ప్రవక్త యాజకుడు మరియు రాజు, ఇవి పాత నిబంధనకు మాదిరిగా క్రీస్తు యొక్క కార్యాలయాలు

# CHRIST'S OFFICES OF PROPHET, PRIEST AND KING TYPED IN THE OLD TESTAMENT

ప్రవక్త, యాజకుడు మరియు రాజు, ఈయొక్క కార్యాలయాలు మన ప్రభువైన యేసుక్రీస్తు చేత కట్టబడుతున్న ఆయన రాజ్యం. పరిశుద్ధ గ్రంథంలో చివరి గ్రంథం ఏదనగా అది "యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత". అది దేవుని గురించింది. ఏదో ఒక రెండోది లేక మూడవ చిన్న భాగం కాదు కాని, "ఆయన ఇమ్మానుయేల్ (ఇమ్మానుయేల్ అనగా దేవుడు మనకు తోడని అర్థం). దేవుని సృష్టిలో ఆయనే మొదటివాడై ఉన్నాడు". ఆయన శరీరధారిగా బయలుపరచబడ్డాడు.

"నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది; ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను. ఆత్మ విషయమును నీతిపరుడని తీర్పునొందెను. దేవదూతలకు కనబడెను రక్షకుడని జనములలో ప్రకటింపబడెను లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను". (1తిమోతి 3:16)

(1యోహాను 1:1-2). "జీవవాక్యమును గూర్చినది, ఆది నుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులారా ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచన్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రి యొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమును గూర్చి సాక్షమిచ్చుచు దానిని మీకు తెలియపరచుచున్నాము".

జగత్తు పునాది వేయబడకమునుపే, ఈయొక్క మర్మములు ముద్రించబడ్డాయి మరియు ఈ చివరి దినాలలో "ఏడవ దూత" ద్వారా ఈ



మర్మములు బయలుపరచబడ్డాయి. ప్రకటన 10:7 ద్వారా, విలియం బ్రెన్హాం (1909-1965), మలాకి 4:5-6లో ఉన్న "ఏలియా" మత్తయి 17:11, దీని ద్వారా క్రీస్తుయొక్క అంత్యకాల వధువు ఆయన యొక్క శరీరంలో ఉందని చూపించడానికి మరియు దీనిద్వారా ఆయన యొక్క వధువు వాక్యంలో సంపూర్ణంగా ఉండడాన్ని మనం గ్రహిస్తున్నాం. ఎప్పుడైతే ముద్రలు విప్పబడి మరియు అవి ప్రవక్తలకు బయలుపరచబడ్డాయో, దేవుని గురించిన మర్మములు పాత యెరుషలేములో ఉన్న మందిరములో నుంచి కేవలం కొన్ని గురుతుల ద్వారా ఆయన తనను తాను తెలియపరచుకున్నాడు. ఆ మందిరము ఒక ఛాయగా మరియు యేసుకు మాదిరిగా మరియు ఆయన యొక్క వధువుగా ఉండి, అదే నిజమైన పలుకబడిన వాక్యపు మందిరం అయి వున్నది, లేక సజీవుడైన దేవుడు సంచరించు స్థలంగా ఉంది. (1కొరింథి 5:1; అపోస్తలుల కార్యములు 7:47-50). ఏడుముద్రల యొక్క ప్రత్యక్షత ద్వారా ముసుగు తీయబడిన తర్వాత మనం ఆ సర్వశక్తివంతుడైన దేవున్ని స్పష్టంగా మనం ముందు చూస్తున్నాము.

"ఆ నూతన యెరుషలేములో, ఏ దేవాలయమును నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు". (ప్రకటన 21:22)

ఈ లోకంలో ఉన్నటువంటి ఏదైనా కాని, అవి మన ఆలోచనలు కాని, మన క్రియలు కాని, ఇవి అన్ని నూతన ఆకాశములు మరియు నూతన భూమికి ఛాయగా ఉంది. ఈ లోకంలో వచ్చేటి కష్టాలు, బాధలు మరియు శ్రమలు, శోధనలు వీటన్నింటిని మనం దేవుని వాక్యం ద్వారా జయించగలుగుతాం మరియు మన ప్రార్థనలు మన విశ్వాసాన్ని సంపూర్ణం చేస్తాయి.

హెబ్రీ 5:8-9 "ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను మరియు ఆయన సంపూర్ణ సిద్ధిపొందినవాడై, మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధానయాజకుడని దేవుని చేత పిలువబడి, తన విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను".

యేసుక్రీస్తు మనలాగానే శరీరంలో ఉండి, శోధించబడి, పరీక్షించబడి, దేవునియందు సంపూర్ణ విశ్వాసముంచి, దేవునియందు విధేయత కలిగి నిత్యత్వాన్ని పొందుకున్నారు. (హెబ్రీ 12:1-14)

ఎఫెసి 4:11-16 “మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను, ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణతకలవారమగు వరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధ సంపూర్ణులగునట్టు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులను గాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులను గాను నియమించెను. అందువలన మనమిక మీదట పసిపిల్లలమైయుండి, మనుష్యుల మాయోపాయముల చేత వంచనతోను తప్పుమార్గమునకు లాగుకుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పింపబడిన ప్రతి ఉపదేశమునకు ఇటు అటు కొట్టుకొనిపోవుచు అలల చేత ఎగురగొట్టబడిన వారమైనట్టుండక, ప్రేమ కలిగి సత్యము చెప్పుచూ క్రీస్తువలె ఉండుటకు మనమన్ని విషయములలో ఎదుగుదుము. ఆయన శిరస్సయి ఉన్నాడు, ఆయన నుండి సర్వశరీరము చక్కగా అమర్చబడి, తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పని చేయుచుండగా ప్రతి కీలువలన గలిగిన బలము చేత అతుకబడి ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది”. ప్రభువైన యేసుక్రీస్తు శరీరం ద్వారా, దేవుడు సేవకులను ఏర్పాటుచేసుకున్నాడు. ఒక్కొక్కరిని ఒక్కొక్క పిలుపుతో ఏర్పాటు చేసుకొని ఆయన వధువును తన పరిపూర్ణతలోనికి నడిపిస్తున్నాడు.

విధేయతకు “పిరమిడ్” ఒక మాదిరిగా చూపించబడుతుంది (2పేతురు 1:1-8) దేవుని శరీరము సర్వసంపూర్ణతలో కట్టబడుతుంది. అది ఒక యంత్రం లాగా ఉంది. అన్ని పరికరములు చక్కగా అమర్చబడి, చక్కగా పనిచేస్తున్నాయి, అలాగుననే, బ్రదర్ బ్రెన్హాం గారిని దేవుడు తన వాక్యాన్ని బయలుపరచి వధువుకు అందించాడు.



“ఆదిపాపం చేయడం ద్వారా ఆరువేల సంవత్సరాలు శ్రమలను అనుభవించడం ద్వారా ఈయొక్క మూలరాయి కాలంలో ఒక పరిపూర్ణ స్థాయిలోకి వచ్చాడు”.

ఎందుకనగా అతన ఒక ధర్మశాస్త్రం క్రిందట ఉన్నాడు, ఆ ధర్మశాస్త్రం మనకు ఒక నీడగా ఉన్నది. యేసుక్రీస్తు వచ్చి తన రక్తం ద్వారా నూతన నిబంధన చేసి, ఆయన మనకు రక్షణ అనే నిబంధనను అనుగ్రహించాడు.

(యేషయా 66:1-2) “యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు ఆకాశము నా సింహాసనము, భూమి నా పాదపీఠము, మీరు నా నిమిత్తము కట్టనుద్దేశించు ఇల్లు ఏపాటిది? నాకు విశ్రమస్థానముగా మీరు కట్టనుద్దేశించునది ఏపాటిది? అవన్నియు నా హస్తకృత్యములు అవి నా వలన కలిగినవని యెహోవా సెలవిచ్చుచున్నాడు. ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నామాట విని వణుకుచుండునో, వానినే నేను దృష్టించుచున్నాను”.

సోలోమోను మందిరము దేవుడు నిర్మించాడ, దానికి సాదృశ్యంగా యేసుక్రీస్తే తన శరీరమునే ఒక ఆలయంగా చేసి ఈ లోకానికి వచ్చాడు. సోలోమోను మందిరాన్ని కూల్చండి, దానిని నేను మూడు దినములలో తిరిగి లేపుతానని, మరియు తనయొక్క శరీరానికి సాదృశ్యంగా ఆయన చెప్పాడు. (మత్తయి 3:17) (ప్రకటన 18:4; మత్తయి 25:1-13).

హెబ్రీ 9:21-24 “మోషే, గుడారము మీద మరియు పరిచర్యలో వాడే ఆ గిన్నెల మీద రక్తాన్ని చల్లాడు”. ఎందుకనగా ఆయొక్క గుడారము మరియు సంగీత పరికరములు, ఆత్మీయ శరీరము మరియు దేవుని చేత ఎన్నుకొనబడిన ఒక వ్యక్తికి సాదృశ్యంగా ఉంది, మరియు దీనిగురించి ఆదికాండం 9:27లో వ్రాయబడిన మరియు బ్రదర్ బ్రెన్హాం యొక్క గుడార దర్శనంలో ఈ విధంగా చూసారు.

ధర్మశాస్త్రం ముగించబడింది, యేసుక్రీస్తు చిందించిన పరిపూర్ణ రక్తం ద్వారా పాపక్షమాపణ, విమోచన, పరిశుద్ధత, పరలోకము మనకు అనుగ్రహించబడుతుంది. ఎన్నిక చేయబడిన ప్రతి ఒక్కరికి ఈ రక్షణ అనుగ్రహింపబడుతుంది. (2కొరింథి

5:18-21, రోమా 8:28-30). వీటిద్వారా మానవుని భౌతిక పాపము ద్వారా దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకోలేరు, పరిశుద్ధత ద్వారా దేవుని రాజ్యాన్ని స్వతంత్రించుకుంటారు. అది ఈ మూడవ ఈడ్పు ద్వారా జరుగుతుంది.

ప్రవక్త అనగా దేవునికి మానవునికి మధ్యవర్తియై ఉన్నాడు. దేవుడు ఏదైతే తలంచి మానవునికి చెప్పాలనుకుంటాడో, మొదటగా తన యొక్క ప్రవక్తకు తెలియజేస్తారు. (ద్వితియోపదేశకాండం 18:15-22, యిర్మియా 1:9; యెషయా 6:5-10) (యోహాను 8:26, సంఖాకాండం 12:6; యోహాను 5:19-20)

ద్వితియోపదేశకాండం : 18:16-19 "ఈ గొప్ప అగ్ని నాకు ఇకను కనబడకుండును గాక అని చెప్పితిని. ఆ సమయమున నీ దేవుడైన యెహోవాను నీవు అడిగిన వాటన్నిటి చొప్పున నీ దేవుడైన యెహోవా నీ మధ్యను నావంటి ప్రవక్తను నీ సహోదరులలో నీ కొరకు పుట్టించును, ఆయన మాట నీవు వినవలెను. మరియు యెహోవా నాతో ఇట్లనెను. వారు చెప్పిన మాట మంచిది; వారి సహోదరులలో నుండి నీవంటి ప్రవక్తను వారికొరకు పుట్టించెదను; అతని నోట నా మాటల నుంచుదును; నేను అతని కాజ్ఞాపించునది యావత్తును అతడు వారితో చెప్పును. అతడు నా నామమున చెప్పు నా మాటలను వినని వానిని దాని గూర్చి విచారణ చేసెదను".

సంఖ్యాకాండం 12:6-8; ద్వితియోపదేశకాండం 13:1-5; హెబ్రియులు 13:8, ద్వితీయోపదేశకాండం 18:15-22; హబ్బక్కూకు 2:3; మలాకి 3:6.

మొట్టమొదటగా దేవుని వాక్యం ప్రవక్త దగ్గరకు వస్తుంది. ప్రవక్త దానిని ప్రజలకు వివరిస్తారు. అప్పుడు ప్రజలు దేవుని యొక్క ఉద్ధేశాన్ని తెలుసుకుంటారు. (2పేతురు 1:20-1).

(2కొరింథి 3:2) ''మా హృదయములమీద వ్రాయబడియుండి, మనుష్యులందరు తెలుసుకొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరే కారా?" (కీర్తనలు 105:15) దేవుడు తన ద్వితియోపదేశకాండంలో ఎప్పుడు తప్పు చేయలేదు. తప్పుచేసిన అబద్ధ ప్రవక్తలు మరణించారు, నిజమైన దేవుని ప్రవక్తలు "యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అనేదేవుని వాక్యాన్ని కలిగిఉన్నారు (ప్రకటన 22:17-19)



(ఆమోసు 3:7) "తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియూ చేయడు".

1) ప్రవక్త అనగా ఎవరు?

2) అతను ఎక్కడ నివసిస్తాడు?

3) ఆయన వర్తమానం ఏమిటి?

4) ఆ వర్తమానం యొక్క అర్థం ఏమిటి?

1) ప్రవక్త అనగా దేవుని యొక్క గురుతు అని అర్ధం. ప్రవక్త అనగా ఒక రాబోవు హెచ్చరిక లేక తీర్పు. ప్రవక్త వర్తమానం ద్వారా మనకు ఆయన కృప అనుగ్రహింపబడుతుంది మరియు ఉగ్రత నుండి తప్పించుకునే మార్గం దొరుకుతుంది.

మన నిత్యత్వం, దేవుని వర్తమానం అర్ధం చేసుకునే దానిపైన ఆధారపడుతుంది. ప్రత్యేకంగా, ఈ కాలానికి ఇవ్వబడిన ప్రవక్త విలియం మారియన్ బ్రెన్హాం గారి ద్వారా దేవుడు వర్తమానమనే నిబంధన చేసినాడు.

అపోస్తలుల కార్యములు : 3:23 "ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో ఉండకుండ సర్వనాశనమగుననెను". సహోదరుడు విలియం బ్రెన్హాం గారు ఈ కాలానికి ఇవ్వబడిన దేవుని ప్రవక్త అయి ఉన్నారు.

(మలాకి 4:5-6; మత్తయి 17:11) యోహాను మరియు విలియం బ్రెన్హాం గారి ప్రత్యక్షతల ద్వారా సంపూర్ణ వర్తమానాన్ని దేవుడు వధువుకు అందించాడు. నీవు తిరిగి జన్మించడం ద్వారా ఆ వర్తమానం అర్ధం చేసుకోగలుగుతావు.

నీకు వ్యక్తిగతంగా దేవుని యొద్ద నుంచి దేవుని ప్రత్యక్షత రావల్సియుంది. అది తన ప్రవక్త ద్వారా నీ దగ్గరికి వస్తుంది. ప్రవక్తను నమ్మినవాడు ప్రవక్త ఫలములు పొందెను.

యోహాను 16:3 "వారు తండ్రిని నన్నును తెలుసుకొన లేదు గనుక ఈలాగు చేయుదురు". ఇప్పుడు ప్రజలు కూడా వర్తమానికుడైన విలియం బ్రెన్హాం గారిని ఆయన ద్వారా వచ్చిన దేవుని వర్తమానాన్ని తెలుసుకొనలేకపోతున్నారు. వారు ఆత్మీయ

మతిమరుపులో, గ్రుడ్డితనంలో ఉన్నారు. ఆ కాలానికి ఇవ్వబడిన మొదటికాల ప్రవక్త, అపోస్తలుడైన పౌలు, ఈ చివరి కాల ప్రవక్త విలియం బ్రెన్‌హాం. పరిశుద్ధాత్మ ద్వారా నీవు దేవుని వాక్యాన్ని మరియు వర్తమానాన్ని గుర్తించగలుగుతావు.

యాజకుడు :- యాజకుడు అనగా ఒక న్యాయవాదిగా ఉండి, ఇతరుల గురించి విజ్ఞాపన చేయువానిగా ఉంటారు. అతను ఒక మధ్యవర్తిగా ఉండి, ఆయన సమక్షమునకు వెళ్ళి, ఇతరుల మంచి గురించి విజ్ఞాపన చేయువానిగా ఉండి, ఆయన ప్రజల కొరకు ఆయన ద్వారా ఏర్పర్చబడిన వారి కొరకు విజ్ఞాపన చేస్తారు. మరియు ఒక పరిశుద్ధ దేశం కోసం మరియు ఆయనను అనగా దేవున్ని నేరుగా కలుసుకొనే ఒక మార్గాన్ని ఏర్పాటుచేస్తారు. ఆయన మనకు ఒక పరిశుద్ధమైన మరియు సరియైన మార్గం చూపిస్తారు. (లేవీకాండం 9:9-17; మలాకి 2:7; 2కొరింథి 5:18-19) (1యోహాను 2:1; 1పేతురు 2:5-10; ప్రకటన 1:6)

యాజకుడు నాలుగు దేవుని సంబంధమైన గుణములతో పనిచేస్తాడు.

1) దేవుని ద్వారా ఏర్పర్చబడినవారు.
2) దేవుని యొక్క సంపద.
3) దేవునియందు పరిశుద్ధత కలిగిన వ్యక్తి.
4) దేవునికి కానుకలు సమర్పించి మళ్ళీ తిరిగి దేవుని నుండి కానుకలను స్వీకరిస్తారు. (సంఖ్యాకాండం 18:8; 1కొరింథి 9:13-14; హెబ్రీయులు 5:1-4)

సంఖ్యాకాండం 16:5 "తనవాడు ఎవడో పరిశుద్ధుడు ఎవడో రేపు యెహోవా తెలియజేసి వానిని తన సన్నిధికి రానిచ్చును. ఆయన తాను ఏర్పర్చుకొనిన వానిని తన యొద్దకు చేర్చుకొనును".

సంఖ్యాకాండం 16:40 "అహరోను సంతాన సంబంధి కాని అన్యుడెవడును యెహోవా సన్నిధిని ధూపము అర్పింప సమీపించి, కోరహువలెను అతని సమాజము వలెను కాకుండునట్లు ఇశ్రాయేలీయులకు జ్ఞాపక సూచనగా ఉండుటకై యాజకుడైన ఏలియాజరు కాల్చబడిన వారు అర్పించిన యిత్తడి ధూపార్తులను తీసి యెహోవా



మోషే ద్వారా తనతో చెప్పినట్లు వాటితో బలిపీఠమునకు కప్పుగా వెడల్పయిన రేకులు చేయించెను". (కీర్తనలు 141:2; ప్రకటన 8:3) ఈయొక్క హక్కులు మరియు బాధ్యతలు కేవలం యాజకునికి మాత్రమే చెందుతాయి.

(2దినవృత్తాంతములు 26:18) ఇశ్రాయేలు అంతా యాజకుల యొక్క రాజ్యంగా ముందు ఎన్నుకొనబడింది, దీనిద్వారా ఆదాము సంతానానికి చెందిన అన్యుల కొరకు విజ్ఞాపన చేయడానికి యాజకుడు ఉన్నారు. (నిర్గమ 19:6; యేషయా 42:6; యేషయా 49:6; యేషయా 51:4) కానీ ఇశ్రాయేలీయులు నిబంధనను కలిగియుండడం ద్వారా ఆయన అతి సమీపంగా ఉండడం వలన వారు భయపడ్డారు (నిర్గమ 20:18-19) ఇశ్రాయేలీయులు, వాళ్ళకు ఉన్న విశ్వాసాన్ని వారు వదిలేసారు, దేవుడు దానిని అంగీకరించారు (ద్వితీయోపదేశకాండం 5:24-28; 18:16-17) అప్పుడు మోషే ఇశ్రాయేలీయులకు మరియు దేవునికి మధ్యవర్తిగా అయ్యాడు, అహరోను యాజకత్వం ద్వారా క్రీస్తు వరకు ఇశ్రాయేలుకు యాజకుడుగా ఉన్నాడు.

ప్రతి కొత్త నిబంధన, పరిశుద్ధులు, వారు పురుషులైన, స్త్రీలైన, దేవునికి ఇతరుల గురించి ప్రార్థన చేసేవారు. (పేతురు 2:5-9) (గలతి 3:28) మరియు ఆయన నూతన సృష్ఠిలో మనము ఆ మెస్సయా ఒక రాజుగా-యాజకుడుగా ఉండగా, ఆయన పరిపాలనలో మనం ఉండబోవుతున్నాం. (ప్రకటన 1:6; 5:10; 20:6; ఎఫేసి 5:26) ఐదు రకాల పరిచర్య, ఒక యాజకుని పరిచర్య కాదు, యేసుక్రీస్తు యొక్క మారని సజీవమైన పరిచర్య (హెబ్రి 7:23-25). దేవుడు గుడారము నందు తన యాజకున్ని దర్శించుచుతారు (హెబ్రి 10:1-23)

దేవుడు ఇశ్రాయేలీయులను మరియు అన్యులను కూడా ఒక రాజు సంతానంగా ఏర్పర్చుకున్నాడు (యేషయా 42:6; 49:6; 55:6) ఈ వచనాలన్ని నిత్యజీవాన్ని మరియు నిజత్వాన్ని గుర్తిస్తున్నది. దేవుని యొక్క ధర్మశాస్త్రం కూడా రుజువుపరుస్తుంది. (నిర్గమ 19:21) "అప్పుడు యెహోవా - ప్రజలు చూచుటకు యెహోవా యొద్దకు హద్దుమీరీ వచ్చి వారిలో అనేకులు నశింపకుండునట్లు నీవు

దిగిపోయి వారిని ఖండితముగా ఆజ్ఞాపించుము". (హెబ్రీ 9:7-11) వారివారి యొక్క సమర్పణల ద్వారా దేవుడు కార్యములు జరిగిస్తున్నాడు.

నిర్గమకాండం 19:3-6 "మోషే దేవుని యొద్దకు ఎక్కిపోవగా యెహోవా ఆ పర్వతమునుండి అతని పిలిచి నీవు యాకోబు కుటుంబీకులతో ముచ్చటించి ఇశ్రాయేలీయులకు తెలుపవలసినదేమనగా, నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గద్దరెక్కల మీద మోసి నాయొద్దకు మిమ్మునెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరో కాగా, మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచిన యెడల మీరు సమస్త దేశజనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియూ నాదేగదా, మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము; నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన మాటలు ఇవే అని చెప్పగా" (సంఖ్యాకాండం 13:12-13; 18:20-24; ద్వితికాండం 7:6)

దైవసేవకుడు, ఒక యాజకునిగా ఉండి, దేవుని మండపములోనికి వెళ్ళి, ప్రజల పాపముల నిమిత్తము బలి అర్పించి, తిరిగి దేవుని యొద్ద నుండి ప్రజలకు ఆశీర్వాదాన్ని, కృపను, సమాధానమును, తిరిగి దైవజనుడు ప్రజల యొద్దకు తీసుకువస్తాడు (సంఖ్యా 6:22-27)

దేవుడు అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులను ఏర్పాటు చేసుకున్నాడు. ఆయన మెల్కీసెదెకుగా ఉండి, యేసుక్రీస్తుగా ఉండి, రక్షకునిగా ఉండి, యాజకునిగా ఉండి, ఆయనే మనగురించి బలియాగంగా సమర్పించబడ్డారు. (ఆదికాండం 12:18; 18:23; 26:25; 33:20; యోబు 1:17). యేసుక్రీస్తే రాజులకు రాజై యున్నాడు, ఆయన రాజవంశీయుడై యున్నాడు. ఆయన నాజీరు చేయబడని ప్రత్యేకమైన వాడై యున్నాడు.

యాజకుడు తన నిర్గమాన్ని ఎలా వ్యవహరించాడంటే (నిర్గమ 19:16, 24; 24:11) రూబేను వంశస్తులలో నుంచి నూటయాభై మంది రాజులు వచ్చారు. సంఖ్య 16:2 "ఇశ్రాయేలీయులలో పేరుపొందిన సభికులును సమాజ ప్రధానులునైన రెండువందల యేబది మందితో మోషేకు ఎదురుగా లేచి" కేవలం ప్రభువు



ఏర్పరుచుకొన్నవారు మాత్రమే యాజకులుగా ఉంటారు. (నిర్గమ 19:5-6; సంఖ్యాకాండం 3:12-13; 8-5-22) కేవలం దేవుని చేత పిలవుబడినవారు మాత్రమే దేవుడు వారిని గౌరవిస్తారు (సంఖ్యా 16:7).

హెబ్రీయులకు 5:4 "మరియు ఎవడును ఈ ఘనత తనకుతానే వహించుకొనడు గాని, అహరోను పిలువబడినట్టుగా దేవుని చేత పిలవుబడిన వాడై యీ ఘనత పొందును".

యాజకుడు తన శరీరంలో ఎటువంటి లోపములేనివాడై యుండవలెను. అతను కేవలం కన్యకను మాత్రమే వివాహము చేసుకొనవలెను. యేసుక్రీస్తు కూడా వాక్య కన్యకను వివాహము చేసుకొనబోతున్నాడు. ఒక సంఘశాఖ వేశ్యకాదు (లేవి 21) (ఎజ్రా 2:62; నెహెమియా 7:64) ఒక సాధారణ యాజకుడు చనిపోయిన మరి ఒక్క యాజకుని భార్యను పెళ్ళిచేసుకోవచ్చు (ఎహెజ్కియేలు 44:22) యాజకుడు తన యొక్క పరిచర్యలలో ఉండగా మధ్యమును ఎంతమాత్రము సేవించకూడదు మరియు యాజకునికి ఇరవై ఐదేళ్ళు వచ్చేవరకు యాజకత్వం చేయకూడదు (లేవికాండం 8:24; 10:9)

ఆ గుడారంలోకి ప్రవేశించినవారు లేవీయులకన్న క్రమములో ఉన్నత స్థానంను కలిగి ఉన్నారు, మరియు ఇక్కడ రెండు రకాల సందర్భాలు ఉంటాయి, అవి యాజకున్ని చేసే యాజకత్వం ఉంటాయి, మరియు ఇవి అహరోను మరియు తన యొక్క కుమారుల ద్వారా నిర్వహించబడేవి.

1) కడగడం - కడగడం అనగా నీతికరణ
2) వస్త్రాధరణ - శుద్ధీకరణ
3) అభిషేకించబడుట - నూతన జన్మ (పరిశుద్ధాత్మ బాప్తీస్మము)

మోషే, జీవం గలిగిన యెహోవా సేవకుడై యున్నాడు, బలిపీఠం పైన లేక మందసము దగ్గర అనేక రకముల పరిచర్య చేసినాడు. ఆయన అహరోను కంటే గొప్ప యాజకుడై యున్నాడు, అయితే మందసములో కొన్ని పరిచర్యలను మోషే

అహరోనుకు అప్పగించడం జరిగింది. అలాగనే యేసుప్రభు కూడా కొన్ని పరిచర్యలను, భూమిపైన తన వధువుకు అప్పగించాడు (2కొరంథి 5:18-21; ఎఫెసి 4:11-12; 1పేతురు 3:12) ప్రతి యొక్క క్రైస్తవుడు యాజకుడే. దేవుడు ఐదు రకాల పరిచర్యలలో తననుతాను బయలుపరచుకుంటున్నాడు, తనయొక్క పరిశుద్ధాత్మ వాక్యప్రత్యక్షత ద్వారా.

మూడు ఈడ్పులు:

ఎ. పాపమునకు సమర్పణ ఎద్దు (నిర్గమ కాండం 29:10; లేవి 8:11) ఈ బలి అర్పణలో వారి పాప విమోచన గురించి అర్పించేవారు. బలిపీఠం దగ్గరకు ఎద్దును కూడా తీసుకొని వెళ్ళి మరియు ఎద్దు మీద చేతులుంచి, అక్కడ రక్తాన్ని చిందించేవారు. అలాగే యేసుప్రభు కూడా మన గురించి రక్తాన్ని కార్చి మరణించి తిరిగి లేచాడు.

బి. సమర్పణకు కాల్చబడిన గొఱ్ఱెపిల్ల "తియ్యని రక్షకుడు" ఆయన తన జీవితాన్ని సంపూర్ణంగా సమర్పించారు. తన రక్తాన్ని మన పాపం పైన చెందించి పాపక్షమాపణ అనుగ్రహించారు. బలిపీఠం దగ్గర, ప్రజలు తెచ్చిన గొఱ్ఱెపిల్లను బలి అర్పించి రక్తాన్ని కార్చి ఆ రక్తమును బలికి తెచ్చిన వారిపైన చిందించేవారు (కీర్తనలు 40:6; యేషయా 1:5) రక్తం చిందించడం ద్వారా దేవుడు తన మార్గాన్ని రక్షణ మార్గంగా ఏర్పాటు చేస్తారు.

సి. పైన తెలుపబడిన సందర్భాలు ఏమనగా "చేతులను నింపుట" అనగా ఒక యాజకున్ని ఏర్పర్చుకొనుట (నిర్గమ 29:9; 2దినవృత్తా 13:9). దేవున్ని గుడారంలో ఉండటానికి ఏడు రోజుల ఉపవాస ప్రార్థన చేసేవారు, ప్రజలు లోకములోంచి వేరైయుండేవారు. (లేవి 8:31-36) ఇది మూడవ ఈడ్పుకు సంబంధించింది. ఏడు రోజుల ఉపవాసమున్న తర్వాత, ఎనిమిదో రోజు బలి అర్పించేవారు. అప్పుడు ప్రజలు పరిశుద్ధ పరచబడేవారు. యేసుక్రీస్తు, బలి అర్పించడం ద్వారా, తన విమోచించబడి ఎత్తబడే అధికారాన్ని పొందుకున్నది (ప్రకటన 10:8-11) - "అంతట పరలోకము నుండి నేను వినిన స్వరం మరల నాతో మాటలాడుచు నీవు వెళ్ళి సముద్రము మీదను, భూమిమీదను నిలిచియున్న ఆ దూత చేతిలో విప్పబడియున్న ఆ చిన్న పుస్తకము తీసికొనుమని చెప్పుట వింటిని. నేను ఆ దూత యొద్దకు వెళ్ళి ఈ చిన్న పుస్తకము నాకిమ్మని అడుగగా ఆయన దాని తీసుకొని తినివేయుము, అది నీ కడుపుకు చేదగును గాని, నీ నోటికి తేనెవలె మధురముగా



ఉండునని నాతో చెప్పెను. అంతట నేను ఆ చిన్న పుస్తకమును దూత చేడిలో నుండి తీసికొని దానిని తినివేసితిని. అది నా నోటికి తేనెవలె మధురముగా ఉండెను గాని, నేను దానిని తినివేసిన తర్వాత, నా కడుపుకు చేదాయెను. అప్పుడు వారు నీవు ప్రజలను గూర్చియు, జనములను గూర్చియు, ఆయా భాషలు మాటలాడువారిని గూర్చియు, అనేకమంది రాజులను గూర్చియు మరల ప్రవచింపనగత్యమని నాతో చెప్పిరి.

యాజకుని యొక్క వస్త్ర అలంకరణ అతని పనియొక్క విధానాన్ని చేపడుతాయి. వారు మందిరము దగ్గరకు వెళ్ళుటకు పరిశుద్ధమైన అలంకరణ కలిగి ఉంటారు. పరిశుద్ధ మరియు సుందర వస్త్రములను ధరిస్తారు (నిర్గమ 28:35-43) వారు ఆ వస్త్రములలో మందసములోనికి వెళ్ళిన తర్వాత దేవుని వెలుగు వారిపై ప్రకాశిస్తుంది. (నిర్గమకాండం 34:29; కీర్తనలు 104:2; దానియేలు 2:22; 7:9;)(2తిమోతి 6:16).

పరిచర్యలో ప్రభువు క్రొత్త ఆలోచనలతో నడిపిస్తాడు. తెల్లరంగు వస్త్రములు మాత్రమే దేవుని సన్నిధిలో వేసుకోవాలి. ఆ రంగు పరిశుద్ధుల యొక్క పరిశుద్ధతకు సాదృశ్యంగా ఉంటుంది. ఎహెజ్కేలు 10:2-7; దానియేలు 12:6; మత్తయి 17:2; మత్తయి 28:3; అపోస్తలుల కార్యములు 10:30; 1తిమోతి 6:16; హెబ్రి 1:7.

దేవుడు పరిశుద్ధతను ఎంతో ప్రేమిస్తాడు, అది తన వస్త్రముల ద్వారా రుజువు పరచుకున్నాడు (లేవికాండం 19:19; ద్వితి 22:11)

ఈయొక్క పరిశుద్ధ వస్త్రములు యాజకుని శరీరంపై పూర్తిగా నింపబడి ఉంటాయి. యేసుక్రీస్తు కూడా తెల్లటి వస్త్రములు ధరించారు. అది ఆత్మీయులకు, మరియు ఆరోగ్యానికి సాదృశ్యంగా ఉన్నాయి.

(నిర్గమకాండం 39:27-29; 28:1-8) వస్త్రములు పూర్తిగా నింపబడి ఉంటాయి.

(నిర్గమ 28:39) తెల్లటి వస్త్రములు పరిశుద్ధతకు సాదృశ్యంగా ఉంటాయి.

ప్రకటన 1:13 - "ఏడు సువర్ణ దీపస్తంభములను, ఆ దీప స్తంభముల మధ్యను మనుష్య కుమారుని పోలిన యొకనిని చూచితిని. ఆయన తన పాదముల మట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారు ధట్టి కట్టుకొని యుండెను".

యోహాను పత్మాసు ద్వీపంలో యేసుక్రీస్తును గురించి గొప్పదర్శనాన్ని చూస్తున్నాడు. ఆ దర్శనములో యేసుక్రీస్తు, తెల్లటి వస్త్రములను ధరించి అక్కడ ఉన్నాడు. బలి ఎక్కడ ఉంటుందో, ఖచ్చితంగా అక్కడ ఆయన సేవకులు ఉంటారు. ఇప్పుడు యేసుప్రభు బలిగా లేడు గాని, ఆయన ఒక తీర్పుతీర్చేవానిగా ఉన్నాడు. (యోహాను 5:22). “తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు”. మరియు యాజకునికి జీవములో కాని మరణముతో సంబంధం లేదు. (లేవికాండం 10:6; 21:10; యేషయా 59:17; ఎఫేసి 6:17) (1థెస్సలోనికయ 5:8)

మరియు చివరిది ఏదనగా, యాజకుడు ధరించిన నిలువుటంగీ. అతని యొక్క కాళ్ళ చివర వరకు ఉంటాయి, వస్త్రహీనత అనేది ఎంతమాత్రమూ ఉండదు (నిర్గమ 28:42-43; 39:28) (ఎఫేసి 6:14).

యాజకుల యొక్క పరిచర్యలలో వాళ్ళు తన కాళ్ళకు ఎంత మాత్రము చెప్పులు ధరించేవారు కారు, ఎందుకంటే, గుడారములో దేవుని యొక్క పరిశుద్ధత ఉంటుంది (నిర్గమ కాండం 3:5; యెహోషువ 5:15)

యాజకుని యొక్క ధర్మం ఏమిటంటే, అతను ఎంతో పరిశుద్ధతను కలిగి ఉండాలి, మరియు అతను అక్కడ లీవేయులను, దేవుని దగ్గరకు తోడుకొని వచ్చేవారిగా ఉన్నారు. మరియు ఇశ్రాయేలు యొక్క పిల్లలను గుడారము వైపు నడిపించేవాడు (సంఖ్యా 3:28; 18:3)

ఎ. మధ్యవర్తిత్వము :- బలిపీఠంపై ఎప్పుడు దీపం వెలుగుతూ ఉండాలి. దీపం ఆరిపోకూడదు. యాజకుడు ప్రతి ఉదయాన్నే కట్టెలు వేసిన తర్వాత అన్ని ఎప్పుడు మండుచుండవలెను. (సంఖ్యా 28:9-10) “విశ్రాంతి దినమున నిర్దోషమైన యేడాదివగు రెండు గొఱ్ఱెపిల్లలను నైవేద్యరూపముగాను, దాని పానార్పణముగాను నూనెతో కలపబడిన తూమెడు పిండిలో రెండు పదియవవంతులను అర్పింపవలెను. నిత్యమైన దహనబలియు రాని పానార్పణమును, గాక యిది ప్రతి విశ్రాంతి దినమున చేయవలసిన దహన బలి”.



బి. బోధకులు మరియు బాధ్యతలు వహించు దేవుని యొక్క న్యాయము. వీరియొక్క సొంత ఆలోచనలను దేవుడు తొలగించాడు (లెవికాండం 10:10-11; నిర్గమ 33:10). దేవుని ఎటువంటి పని అయిన అది దేవుని తీర్పు అయి ఉన్నది. (నిర్గమ 17:8-13) యాజకుడు ప్రజలకు శాంతి సమాధానాలను అనుగ్రహించే వాడు, దేవున్ని యొక్క న్యాయశాస్త్రాన్ని అందించేవారు.

యిర్మియా 18:18 - “అప్పుడు జనులు-యిర్మియ విషయమై యుక్తి గల యోచన చేతము రండి, యాజకుడు ధర్మశాస్త్రము వినిపించక మానడు, జ్ఞాని యోచన లేకుండ నుండడు, ప్రవక్త వాక్యము చెప్పక మానడు, వాని మాటలలో దేనిని వినకుండ మాటలతో వాని కొట్టుదము రండి అని చెప్పుకొనుచుండిరి” (మత్తయి 15:1-9) (ద్వితియోపదేశకాండం 21:1-9; సంఖ్యాకాండం 6:22-27; 4:5-15) (సంఖ్యాకాండం 18:20-24; ఎసెక్కేలు 44:28)

యాజకులు ప్రజలయొద్ద నుంచి దశమ భాగాన్ని స్వీకరించి, అవి లేవీయులకు చెల్లిస్తూ ఉండేవారు. తర్వాత వారియొక్క మందలో నుండి శ్రేష్టమైన మేకలను, గొఱ్ఱెలను సమర్పించేవారు (లేవికాండం 27; సంఖ్యాకాండం 18)

యాజకులు ఎక్కువ ధనం కలిగి ఉండే వారు కారు. యాజకుని యొక్క ఆశీర్వాదాలన్ని దేవుని యొక్క ఆశీర్వాదాలపై ఆధారపడియుంటాయి. ఇశ్రాయేలీయులు, దేవుని యొక్క నిబంధనను కలిగి ఉన్నారు.

దావీదు యాజకత్వాన్ని ఇరవై నాలుగు శాఖలుగా మార్చినారు. మందసము యొక్క గుడారములో ప్రత్యేక శాఖలుగా విభాగించబడి, ఒక్కొక్క శాఖలకు ఒక్కొక్క యాజకుడు ఉండేవారు.

లేవీయులు : వీరు దేవుని న్యాయస్థానంలో సేవకులుగా నియమించబడ్డారు. వీరు మరణం యొక్క బాధలనుంచి తప్పించబడ్డారు.

యాజకుడు : యాజకుడు ఒక క్రమము చొప్పున పరిశుద్ధ స్థలంలో తమ పరిచర్యలను నడిపించేవారు, కాని వారు ముసుగు వరకే వెళ్ళేవారు, కాని అతి పరిశుద్ధ స్థలంలో వెళ్ళే అర్హత వారికి లేదు.

ఏ విధంగా యాజకుడు దేవునికి మరియు ప్రజలకు మధ్యవర్తిగా ఉంటాడో, అదేవిధంగా ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు, దేవునికి మరియు తన ప్రజలకు మధ్యవర్తిగా ఉన్నాడు.

నిర్గమకాండం 28:38–"తమ పరిశుద్ధమైన అర్పణలన్నిటిలో ఇశ్రాయేలీయులు ప్రతిష్ఠించు పరిశుద్ధమైన వాటికి తగులు దోషములను అహరోను భరించునట్లు అది అహరోను నొసట ఉండవలెను. వారు యెహోవా సన్నిధిని అంగీకరింపబడునట్లు అది నిత్యమును అతని నొసట ఉండవలెను".
(హెబ్రీయులకు 7:17–28; హెబ్రీయులకు 10:1–14; సంఖ్యాకాండం 8:10)
(సంఖ్యాకాండం 11:14; 2కొరింథి 5; నిర్గమకాండం 28:12–29)

దేవుడు ఆ దేశజనులను మేలు చేయుటకు ప్రధాన యాజకునిగా ఆ యాజకత్వాన్ని అంగీకరించారు. (జకర్య 3; రోమా 5:8–21; 2కోరింధి 5:14; కొలస్సయి 3:3) యాజకుడు సమస్త దేశ ప్రజల నిమిత్తం కొవ్విన దూడను సమర్పిస్తారు. అదేవిధంగా యేసుప్రభువు కూడా మన కోసం బలిగా మార్చబడ్డాడు (యోహాను 11:49–54; మత్తయి 27:25) (1సమూయేలు 23:5–10; 26:9; 2సముయేలు 1:14)

లేవీకాండం 4:20–"అతడు పాపపరిహారార్ధ బలియగు కోడెను చేసినట్లు దీనిని చేయవలెను; అట్లే దీని చేయవలెను. యాజకుడు వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా వారికి క్షమాపణ కలుగును". ఇశ్రాయేలు యొక్క చివరి సభ్యుడు మరియు అన్యవధువు ఆయనలోనికి బాప్తీస్మము పొందింది (దానియేలు 9:26; రోమా 11:25; యేషయా 29:9–12). దైవ సేవకుడు దేవుని సన్నిధిలో ఏడురోజులు పనిచేయాలి.

యాజకునికి మరియు ప్రధాన యాజకునికి కొన్ని ప్రత్యేకమైన గురుతులు ఉంటాయి. అవి వస్త్రధారణలో ఉంటాయి. ప్రధాన యాజకునికి నిలువుటంగీ ఉంటుంది, యాజకుని చేతిలో పరిశుద్ధమైన నూనే ఉంటుంది, అది జనులందరి మీద చల్లుతుంటాడు (లేవి 8:12; కీర్తనలు 133:2) అప్పుడు యాజకుడు అభిషేకించబడిన వారిగా పిలువబడతారు (లేవి 4:3; 5:16) ఇది పరిశుద్ధులకు



సాదృశ్యమైయున్నది. మన ప్రభువైన యేసుక్రీస్తు కూడా అదేవిధంగా జీవించాడు (యోహాను 3:34; హెబ్రీయులు 1:9)

దేవుని యాజకుని యొక్క వస్త్రములు అహరోను నుండి ఏలీయాజరుకు మార్చబడింది. (సంఖ్యా 20:26–28). ఆ పరిశుద్ధమైన వస్త్రములు కేవలము యాజకులు మాత్రమే ధరిస్తారు. అవి ధరించినప్పుడు ప్రజలు యాజకులను గౌరవించరు. యాజకుడు పవిత్రమైన అలంకరణతో దేవుని సన్నిధికి వస్తాడు (నిర్గమ 28:37)

యాజకుడు ఒక సామాన్య వస్త్రములు ధరించినప్పుడు, ప్రజలు అతన్ని గుర్తించరు. యాజకుని వస్త్రములు ధరించినప్పుడే, అతన్ని గుర్తించి గౌరవిస్తారు. యాజకుడు చేతితో అల్లిన వస్త్రములే ధరిస్తారు, ఆ అల్లిక వస్త్రములలోపలనే ఉంటుంది. కాని అది బయటికి కనిపించదు (నిర్గమ 28:31–35)

యాజకుడు గుడారంలోని మండపములోనికి వెళ్ళినప్పుడు అతనికి దేవుడు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అనే స్వరం వినబడుతుంది, ఒక యాజకుడు మాత్రమే దేవుని అతి పరిశుద్ధమైన స్థలంలో వెళ్ళగలుగుతారు. యాజకులు అందముగా, మహిమకరంగా, పరిశుద్ధంగా వస్త్రములు ధరించాలి, కాని ఈ కాలంలో అలా జరగడం లేదు. (నిర్గమ 28:35; లేవికాండం 16:17; ప్రకటన 6:1–8)

అహరోను దేవుని అతి పరిశుద్ధ స్థలంలో ప్రవేశించకుండ ఉండడం కొరకు సంవత్సరానికి ఒకసారి ఒక "గంట" కొట్టబడుతుంది. లేవికాండం 16:1,2 "అహరోను ఇద్దరు కుమారులు యెహోవా సన్నిధికి సమీపించి చనిపోయిన తర్వాత యెహోవా మోషేతో మాటలాడి ఇట్లనెను. నేను కరుణాపీఠము మీద మేఘముతో కనబడుదును గనుక నీ సహోదరుడైన అహరోను చావకయుండునట్లు అతడు మండపము మీద కరుణాపీఠము ఎదుటనున్న అడ్డతెరలోపలికి ఎల్లప్పుడును రాకూడదని అతనితో చెప్పెను".

యాజకుడు బంగారముతో చేయబడిన వస్త్రములను ధరించి దేవుని యొక్క అతి పరిశుద్ధ స్థలంలోనికి వారు ప్రవేశించేవారు. అక్కడ దేవున్ని కలుసుకొని తిరిగి

ప్రజలు ఉండే న్యాయస్థానానికి వచ్చి దేవుని వాక్యాన్ని బోధించేవారు.

మనం ఆయన యొక్క మందిరమును సమీపించుతున్నాము.

ఎప్పుడైతే రక్షణ పూర్తి చేయబడిందో, సంఘకాలాలు ముగించబడిన తర్వాత ఏడు ఉరుములు, మూలరాయి నుంచి వస్తాయి. పరలోకములోని దేవుని కృపా సింహాసనము, తీర్పు సింహాసనముగా మార్చబడుతుంది. (ప్రకటన 4:5) పెద్దల దగ్గర గొఱ్ఱెపిల్ల ఉన్నది, అప్పుడు యోహాను ఏడుస్తున్నప్పుడు, యోహానును ఏడ్వవద్దని చెప్పారు. అప్పుడు ఏడుముద్రలు విప్పుటకును అధికారమును కలిగిఉన్న ప్రభువైన యేసుక్రీస్తు అనే గొఱ్ఱెపిల్ల ఏడుముద్రలు విప్పుటకు అర్హత కలిగిఉన్నాడు. గొఱ్ఱెపిల్ల ఏడుముద్రలను తీసికొని విప్పి, తన వధువుకు బయలుపరచాడు. ఆయన రాణిని పెండ్లివిందుకు పిలుస్తున్నాడు.

ఎఫేదు యొక్క దుస్తులకు ఉన్న గంటల ద్వారా పరిశుద్ధమైన స్థలాన్ని విడిచిపెట్టి వెళ్ళిన యాజకులకు హెచ్చరిక వచ్చింది, మరియు మళ్ళీ తిరిగి గంట కొట్టబడే వరకు వాళ్ళకు తిరిగి పరిశుద్ధస్థలంలో ప్రవేశానికి అర్హులు కారు. "అంతట దేవుని మహిమనుండియు ఆయన శక్తి నుండియు వచ్చిన పొగతో ఆలయము నింపబడినందున ఆ యేడుగురు దూతల యొద్ద ఉన్న యేడు తెగుళ్లు సమాప్తియగువరకు ఆలయమునందు ఎవడును ప్రవేశింపజాలకపోయెను" (ప్రకటన 15:8). క్రీస్తు వధువు, తనను తాను సిద్ధపరచుకొన్న తర్వాత, ఆయన వధువు గాలిలోంచి ఎత్తబడిన తర్వాత వధువు దేవుని దగ్గర చేర్చబడిన తర్వాత ఆకాశమునుండి సాతానుడు త్రోసివేయబడుతాడు.

॥ఆమెన్॥

(ప్రకటన 12:7-17; 16:17-21) అప్పుడు ఏడు ఉరుములు బయలుపరచబడతాయి, భూమి మీద భూకంపములు కరువులు వస్తాయి. అవి వచ్చిన తర్వాత గొప్ప భూకంపము "లాస్ ఏంజిల్స్"ను కూలగొడుతుంది (ప్రకటన 8:5; 11:9; 16:8)

ఆలయమై ఉన్న దేవుడు పరలోకాన్ని తెరిచి, తన ప్రత్యక్షతను, తన నిబంధనకు సాదృశ్యమైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు వారు ఇప్పుడు ఇశ్రాయేలీయులకు



సాదృశ్యంగా ఉన్నారు. దేవుని చేత పిలువబడిన అన్యులు ప్రభువైన యేసుక్రీస్తు వాక్యంలోనికి మార్చబడతారు. తర్వాత 1,44,000మంది ఇశ్రాయేలీయులు గుర్తించబడతారు. తర్వాత వధువు, వరుడైన యేసుక్రీస్తు మరియు ఇశ్రాయేలీయులు తిరిగి అందరు కలుసుకొంటారు (ప్రకటన 14:2; ప్రకటన 15:8; 19:6) (నిర్గమ 28:5-14)

యెషయా 61:10 - "శృంగారమైన పాగా ధరించుకొనిన, పెండ్లికుమారుని రీతిగాను, ఆభరణములతో అలంకరించుకొనిన పెండ్లికుమార్తె రీతిగాను, ఆయన రక్షణ వస్త్రములను నాకు ధరింపజేసియున్నాడు. నీతి అను పై బట్టను నాకు ధరింపజేసియున్నాడు. కాగా యెహోవాను బట్టి మహానందముతో నేను ఆనందించుచున్నాను. నా దేవుని బట్టి నా ఆత్మ ఉల్లసించుచున్నది".

(ప్రకటన 21:10-21; యెషయా 54:11-12; నిర్గమకాండం 8:12)

(యెషయా 9:6; అపోస్తలుల కార్యములు 1:6; ఎహెజ్కేలు 48)

యాజకుడు నీలిరంగు తలపాగను ధరిస్తారు. (నిర్గమకాండం 29:16). ఇది పరిపూర్ణంగా వ్యత్యాసమై ఉన్నది. తర్వాత ఒక సామాన్య యాజకుడు, అదే సామాన్యమైన నీలిరంగు తలపాగను ధరిస్తారు. (నిర్గమ కాండం 29:29). ప్రధాన యాజకుడు అందరికి అధ్యక్షునిగా ఉండి, ఆయన ఒక గొప్ప న్యాయదక్షునిగా ఉన్నాడు.

రాజు :-రాజు ఒక మధ్యవర్తిగా ఉండి, మరియు అతడు దేవునికి సంబంధించిన సమస్త అధికారాన్ని అతని జనులలో కలిగి ఉంటాడు మరియు యెహోవా నామమున ఈ క్రియలన్నిటిని చేస్తు ఉంటారు. రాజు న్యాయాధిపతిగా కూడా ఉన్నాడు (2 దినవృత్తాంతములు 19:6; కీర్తనలు 2:10-11; యోహాను 5:27)

మరియు ఈ విధంగా ప్రమాణం చేసాడు. "నేనామెను ఆశీర్వదించి ఆమె వలన నీకు కుమారుని కలుగజేసెదను; నేనామెను ఆశీర్వదించెదను; ఆమె జనములకు తల్లియైయుండును; జనముల రాజులు ఆమె వలన కలుగుదురని అబ్రాహాముతో చెప్పెను". (ఆదికాండం 17:16)

(ఆదికాండం 17:19) – "దేవుడు నీ భార్యయైన శారా నిశ్చయముగా నీకు కుమారుని కనును; నీవతనికి ఇస్సాకు అను పేరు పెట్టుదువు; అతని తరువాత అతని సంతానము కొరకు నిత్యనిబంధనగా నా నిబంధనను అతనితో స్థిరపరచెదను".
(సంఖ్యాకాండం 24:17; దినవృత్తాంతం 28:36; 1సమియేలు 8:5)
(దినవృత్తాంతం 17:15; 1సమియేలు 10:24)

అప్పుడు ఆ ప్రజలు వాళ్ళకు ఒక రాజును ఎన్నుకున్నారు, కాని అది దేవునికి ఇష్టప్రకారంగా జరిగింది, మరియు వాళ్ళ సహోదరులనుంచే రాజులను ఎన్నుకున్నారు. కాని పరిసయ్యులు క్రూరమైన ఆలోచనలు కలిగిఉన్నారు. కైసరును మర్యాదించడానికి దీనిలో ఏమైన న్యాయమున్నదా? (మత్తయి 22:15–22; యిర్మియా 30:21)

ఇశ్రాయేలీయులు, రాజు కావాలని అనుకోలేదు, కాని ఆ కాలంలో సమియేలు పరలోక ఆత్మతో అభిషేకించబడినాడు. యాభై ఆరు సంవత్సరాల తర్వాత, వారు ఐగుప్తునకు వెళ్ళినారు. (హోషయా 11:5; యేషయా 30:1–2; ప్రకటన 11:8)

ఎప్పుడైతే రాజును ఎన్నుకున్నాడో, ప్రజలు దేవునిలో ఆనందించారు. యెహోవాయే మా న్యాయవంతుడని, యెహోవాయే మాకు న్యాయము ఇచ్చువాడు, యెహోవాయే మా రాజని ప్రభువుని స్తుతించారు. (యేషయా 33:22; లేవికాండం 25:23,42,55).

ఈ కాలానికి ఇవ్వబడిన దేవుని యొక్క వాక్యము వర్తమానం అయి ఉన్నది. ఒకవేళ మనం వాక్యం ఒక్క సత్యాన్ని సరిగ్గా విభాగించి మరియు మన దినమున మరియు, ఆ దినపు వర్తమానమును గుర్తించితే, అక్కడ మనం మెస్సయ్య యొక్క మూడు కార్యాలయాలను మరియు విజయమును చూడగలుగుతాం. ప్రభువు మొదటగా ప్రవక్తగా ఉన్నాడు, ఆయన రక్తసంబంధీకుడైన విమోచకుడై ఉన్నాడు. అది తన అన్యవధువు గురించి ప్రధాన యాజకుడు నూతన నిబంధన ఏర్పాటు చేసి ఏడుముద్రలతో మరియు ఏడు సంఘకాలాలతో తన వధువును వాక్యముతో అలంకరించి, ఏర్పర్చబడిన వారికి తిరిగి జన్మనిచ్చి, వారిని వాక్యములో పాలివారిగా



చేసాడు. మరియు వాక్యంతో ముద్రించాడు. ఆయన అంత్యకాల వధువు మరియు 1,44,000మంది ఇశ్రాయేలీయులు, యేసుక్రీస్తు సిలువ దగ్గర విమోచించబడినారు.

సంఘకాల పరిశుద్ధులకు రాజు యొక్క కిరీటము అంత్యకాలం ముగించబడిన తర్వాత ఇవ్వబడుతుంది (ప్రకటన 5:8–14)

దేవుడు తన వధువుకు వాక్యమును బయలుపరచిన తర్వాత, వధువు ఎత్తబడుటలో ఉంటుంది. తర్వాత 1,44,000మంది ఇశ్రాయేలీయులు రక్షింపబడుతారు. దేవుడు, వధువు మరియు ఇశ్రాయేలీయులు తిరిగి భూమి మీదకు వేయ్యేండ్ల పరిపాలనకు వస్తారు. (ప్రకటన 5:11–14, యోహాను 5:27, రోమా 8:17) 1963లో ఫిబ్రవరి 28న దేవుడు మేఘములలో తనను తాను ప్రత్యక్షపరుచుకున్నాడు.

దేవుడు ఎన్నిక చేసుకొనిన వధువు మరియు ఆయన సేవక సహోదరులు, దావీదు కుమారునిగా ఉంటారు. మనుష్య కుమారుడు ప్రవక్తగా ఉన్నారు. దేవుని కుమారుడుగా ప్రజల పాపములను క్షమించే మధ్యవర్తిగా దేవునికి మరియు ప్రజలకు ఉన్నాడు. విలియం బ్రెన్‌హాం అనే ప్రవక్త తన యొక్క వాక్యమర్మములను దేవుని వధువుకు బయలుపరచాడు (ప్రకటన 5:6; 10:1–7).

★★★★★